# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 313 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | బుధవారం | 25 -12 -2024 | వెల : .రూ. 5.00




## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.


# సూర్యుడికి అతి సమీపంగా పార్కర్ ప్రోబ్



- చరిత్ర సృష్టించనున్న నాసా స్పేస్‌క్రాఫ్ట్
- నేటి సాయంత్రం 5.23 కు అరుదైన గట్టం..
- సూర్యుడి కరోనా పై పరిశోధనతో కీలక పరిణామం
- 27వ తేదీన మళ్లీ సిగ్నల్స్ పంపిస్తుందని శాస్త్రవేత్తలు అంచనా

**హైదరాబాద్‌డిసెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నాసా ప్రయోగించిన పార్కర్ సోలార్ ప్రోబ్ స్పేస్‌క్రాఫ్ట్ ఇప్పుడు చరిత్ర సృష్టించనున్నది. ఆ స్పేస్‌క్రాఫ్ట్ సూర్యుడికి అత్యంత సమీపంగా వెళ్లనున్నది. అతిభయంకరమైన వాతావరణం, రేడియేషన్‌ను తట్టుకుని ఆ వ్యోమనౌక సూర్యుడి సమీపానికి వెళ్తున్నది. డిసెంబర్ 24వ తేదీన సూర్యుడి బహ్యావలయమైన కరోనాకు

-మిగతా 2 లో



# సన్న వడ్లకు రూ.939 కోట్ల బోనస్

- 3.36 లక్షల మంది రైతులకు లబ్ధి
- రూ.10903 కోట్ల ధాన్యం కొనుగోళ్లు
- ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడి

**హైదరాబాద్**
సన్న రకాల వరి సాగు రైతుల పంట పండింది. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే రూ.10,149 కోట్ల ధాన్యం కొనుగోళ్లు చేసింది. ఇచ్చిన మాట ప్రకారం ఈసారి సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లించిందని ముఖ్యమంత్రి కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో

-మిగతా 2 లో

## మత అల్లర్లకు
# బీజేపీ సర్కార్ ప్రోత్సాహం


### కార్పొరేట్ల స్వార్థం కోసమే మణిపూర్‌లో అల్లర్లు

- ఖనిజ సంపదను దోచే కుట్ర
- తెలంగాణ ఉద్యమంపై సమగ్ర పుస్తకం రావాలి: నట్, బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్" పుస్తకావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- హాజరైన ఎంపీ మల్లు రవి, కూనంనేని, బోయినపల్లి తదితరులు

**హైదరాబాద్‌డిసెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
"బీజేపీ ప్రభుత్వం మత అల్లర్లను ప్రోత్సహిస్తోంది. కార్పొరేట్ల ధనదాహం కోసమే మణిపూర్‌లో అల్లర్లను సృష్టిస్తోంది. అక్కడున్న అపార ఖనిజ సంపదను దోచుకునేందుకు రెండు గిరిజన తెగల మధ్య మారణకాండను ప్రోత్సహిస్తోంది.

-మిగతా 2 లో







# కేసీఆర్, హరీశ్ నోటీసులపై స్టే

### భూపాలపల్లి కోర్టు ఆర్డర్ అమలును నిలిపివేసిన హైకోర్టు

**హైదరాబాద్**
జయశంకర్ భూపాలపల్లిలోని మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోవడానికి అక్రమాలే కారణమనే కేసులో కింది కోర్టు ఇచ్చిన నోటీసుల అమలును హైకోర్టు నిలిపేసింది. కింది కోర్టులో కేసును కొట్టేయాలంటూ బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌లో హైకోర్టు ఈ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

-మిగతా 2 లో



# ప్రభుత్వం కుంభకర్ణుడిలా నిద్రపోతోంది

- -పెరుగుతున్న ధరలతో ప్రజలకు ఇబ్బందులు
- - రాహుల్ మండిపాటు

**న్యూఢిల్లీ**
నిత్యావసరాల ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రోజువారీ అవసరాల విషయంలో కూడా వారు రాజీ పడి బతకాల్సి వస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. అధిక ధరలతో ప్రజలు అష్టకష్టాలు పడుతుంటే కేంద్ర ప్రభుత్వమేమో 'కుంభకర్ణుడి'లా

-మిగతా 2 లో



# అల్లు అర్జున్ కు 50కిపైగా ప్రశ్నలు

- తొక్కిసలాట ఘటనలో కీలకాంశాలపై చిక్కడపల్లి పోలీసుల విచారణ
- అల్లు అర్జున్ స్టేట్‌మెంట్ రికార్డ్

**ముషీరాబాద్‌డి సెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి సినీనటుడు అల్లుఅర్జున్‌ను హైదరాబాద్ చిక్కడపల్లి పోలీసులు కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా సుదీర్ఘంగా విచారించారు. మంగళవారం ఉదయం

-మిగతా 2 లో

# పూరిగుడిసె ఉన్నోళ్లకే తొలి విడత ఇండ్లు





- కేంద్రం సాయంతో ఇందిరమ్మ ఇండ్లు
- మంజూరుకోసం 80 లక్షల దరఖాస్తులు
- గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, డిసెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఇంటిజాగ ఉండి పూరి గుడిసెలు, కచ్చ ఇండ్లు ఉన్నవారికే తొలి విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. వికలాంగులు, వితంతువులు, తదితర నిరుపేదలకు మాత్రమే తొలి విడతలో ప్రాధాన్యం

-మిగతా 2 లో

# గుజరాత్‌లో బరితెగిస్తున్న నేరగాళ్లు

- 70 ఏండ్ల వృద్ధురాలిపై లైంగికదాడి
- బెయిల్ వచ్చి మళ్లీ అదే మహిళపై అఘాయిత్యం



**భరూచ్:**
గుజరాత్‌లో నేరగాళ్లు బరితెగిస్తున్నారు. శాంతిభద్రతలను కాపాడ్డంలో ప్రభుత్వం విఫలం కావడంతో నేరగాళ్లకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. భరూచ్ జిల్లాలో 18 నెలల క్రితం 70 ఏండ్ల వృద్ధురాలిపై అఘాయిత్యానికి పాల్పడ్డ కామాంధుడు ఆ కేసులో అరెస్టయి ఇటీవల బెయిల్ వచ్చి మళ్లీ అదే

-మిగతా 2 లో

# మత అల్లర్లకు బీజేపీ సర్కార్ ప్రోత్సాహం

(మొదటి తరువాయి)

భారత బలగాలు మణిపూర్‌లో శాంతిని నెలకొల్పలేవా? కేంద్రం తలచుకుంటే శాంతి భద్రతలను నెలకొల్పలేదా? దేశంలో నెలకొన్న భయానక వాతావరణంపై చర్చ జరగాల్సిన అవసరం ఉంది. అప్పుడే దేశంలో శాంతి నెలకొం టుంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మాజీ ఎమ్మెల్సీ కొంపల్లి యాదవరెడ్డి రాసిన "నట్, బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్" అనే పుస్తకాన్ని మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా దురాక్రమణ, మణిపూర్ అల్లర్లతో పాటు దేశంలో అనేక చోట్ల అప్రకటిత యుద్ధవాతావరణం నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తమ అధికారం కోసం అల్లర్లు సృష్టిస్తూ దేశాన్ని తిరోగమనం వైపు తీసుకెళుతోందని ఆరోపించారు. యుద్ధాలనేవి, కష్టాలను, కన్నీళ్లను మిగిలిస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న విపత్కర పరిస్థితుల్లో యాదవరెడ్డి లాంటి మేధావి శాంతిని కాంక్షిస్తూ పుస్తకాన్ని రాయడం అభినందనీయని అన్నారు. "చాలా మంది సిద్ధాంతాలు చెబుతారు. కానీ పాటించే వారు మాత్రం కొద్దిమందే ఉంటారు. సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్‌రెడ్డి లాంటి వారు హార్డ్ కోర్ కమ్యూనిస్టులు. జైపాల్ రెడ్డి, యాదవ రెడ్డి లాంటి వారు సాఫ్ట్ కోర్ కమ్యూనిస్టులు. దేశంలో పేదలకు అభివృద్ధి ఫలాలను అందించేందుకు వారు పదవుల కోసం కాకుండా, సిద్ధాంతాల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేశారు. తెలంగాణ ఉద్యమంలోనూ వారి కృషి ఎంతో ఉంది. తెలంగాణ కోసం తెర వెనుక కృషి చేసిన వారి నుంచి ముల్కీ- నాన్ ముల్కీ, తొలిదశ, మలిదశ తెలంగాణ ఉద్యమాలు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకు సంపూర్ణ వివరాలతో ఒక పుస్తకాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉంది" అని సీఎం ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లోని అదానీ కంపెనీలో తయారవుతున్న డ్రోన్లను కట్టడి చేసే అధికారం రాష్ట్రానికి లేదనీ అది కేంద్రం పరిధిలో ఉంటుందని స్పష్టం చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం వైపునుంచి వాటిని అడ్డుకునేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రకటించారు. కార్యక్రమానికి హాజరైన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ నేడు ప్రపంచంలో అప్రకటిత యుద్ధం నడుస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. రష్యా - ఉక్రేయిన్, ఇజ్రాయిల్-పాలస్తీనాలే కాకుండా అనేక దేశాలు అంతర్యుద్ధాలతో సతమతవుతున్నాయని పేర్కొన్నారు. ఒక దేశం మరొక దేశాన్ని ఆక్రమించుకునే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలు తమ బడ్జెట్లో 40 నుంచి 50 శాతం ఆయుధాలు, రక్షణ కోసమే కేటాయిస్తున్నాయని అన్నారు. గాజాలో జరుగుతున్న మారణకాండకు మన రాష్ట్రంలోని అదానీ కంపెనీలో తయారవు తున్న డ్రోన్లే కారణమనీ, వాటిని కట్టడి చేయడంపై సీఎం దృష్టి సారించాలని కోరారు. ప్రపంచ శాంతి సంఘం అధ్యక్షులు పల్లబ్‌సేన్ గుప్త మాట్లాడుతూ రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ప్రజలు శాంతిని కోరుకుంటున్నప్పటికీ, అనేక దేశాలు యుద్ధాల బాటపట్టాయని అన్నారు. వాటిని భారత్‌తో పాటు శాంతిని కోరుకునే వారు అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ సరైన సమయంలో యాదవరెడ్డి పుస్తకం రాశారని కొనియాడారు. పార్లమెంట్ సభ్యులు మల్లురవి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను పరుగులు పెట్టిస్తున్నదని గుర్తు చేశారు. మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ మూడో ప్రపంచ యుద్ధాన్ని నివారించడంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీతో పాటు క్యూబా అధ్యక్షులు ఫెడరల్ క్యాస్ట్రో తదితరులు కృషి చేశారని గుర్తు చేశారు. ఆల్ ఇండియా పీస్ అండ్ సాలిడిరిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఒబేదుల్లా కోత్వాల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పుస్తక కర్త యాదవరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హన్మంతరావు, ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అల్లు అర్జున్ కు 50కిపైగా ప్రశ్నలు

(మొదటి తరువాయి)

11.05 గంటలకు అల్లు అర్జున్ తన తండ్రి, నిర్మాత అల్లు అరవింద్‌తో కలిసి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్‌రెడ్డి, బన్నీ వాసు వీరితో ఉన్నారు. ఈ మేరకు సెంట్రల్ జోన్ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్, చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్, సీఐ రాజునాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక గదిలో అల్లు అర్జున్‌ను విచారించారు. దాదాపు నాలుగు గంటల పాటు సాగిన విచారణలో పలు కీలక విషయాలను పోలీసులు రాబట్టినట్టు తెలుస్తోంది. 50కిపైగా ప్రశ్నలను అల్లు అర్జున్ ముందుంచి ఆయన స్టేట్మెంట్‌ను పోలీసులు రికార్డు చేసినట్టు తెలిసింది. అర్థమయ్యేలా సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేయాలని పోలీసులు భావించినట్టు సమాచారం. డిసెంబర్ 4న ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' బెనిఫిట్ షో చూసేందుకు భారీగా అభిమానులు రావడంతో జరిగిన తొక్కిస లాటలో రేవతి అనే మహిళ మృతి చెందగా ఆమె కుమారుడు శ్రీతేజ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ ఘటనకు కారణమైన దాదాపు 18 మందిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. అందులో భాగంగా అల్లు అర్జున్ పై బీఎన్‌ఎస్ 118 (1), బీఎన్‌ఎస్ 105, రెడ్‌విత్ 3/5 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. కోర్టులో హాజరు పరచగా హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ అనంతరం పోలీసులు అల్లు అర్జున్‌ను విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్ కు రావాల్సిందిగా నోటీసులు జారీ చేయగా మంగళవారం ఆయన పోలీస్ స్టేషన్‌కు హాజరయ్యారు. మొదటగా అల్లుఅర్జున్‌ను ఆ రోజు సంధ్య థియేటర్‌కు వచ్చేటప్పుడు ఎవరి అనుమతి తీసుకున్నారని ప్రశ్నించినట్టు తెలిసింది. పోలీసులు అనుమతి ఇచ్చారని మీకు ఎవరు చెప్పారని, పోలీసులు అనుమతి నిరాకరించి నట్టు మీకు సమాచారం ఇచ్చారా? లేదా?.. తొక్కిసలాటలో రేవతి చనిపోయినట్టు థియేటర్లో ఉన్నప్పుడు తెలిసిందా లేదా అని అడిగినట్టు తెలుస్తోంది. అనుమతి లేకుండా రోడ్డు షో ఎందుకు నిర్వహించారని ప్రశ్నించగా అల్లు అర్జున్ సమాధానం దాటవేశారని తెలిసింది. బౌన్సర్ల గురించి పలుమార్లు ప్రశ్నించినట్టు సమాచారం. సుదీర్ఘంగా విచారించిన అనంతరం మూడు గంటల సమయంలో అల్లు అర్జున్‌ను పోలీసులు పంపించారు. అయితే విచారణ నిమిత్తం అందుబాటులో ఉండాలని ఎప్పుడు పిలిచినా విచారణకు హాజరు కావాలని పోలీసులు అల్లు అర్జున్‌కు సూచించినట్టు తెలిసింది.

# పూరిగుడిసె ఉన్నోళ్లకే తొలి విడత ఇండ్లు

(మొదటి తరువాయి)

ఇస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో మంగళవారం గృహనిర్మాణ సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థికసాయంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ బ్రాండింగ్ వేసేందుకు తమకు ఎటువంటి భేషజాలు లేవని తెలిపారు. ఒంద్రం యాప్ ద్వారా ఎంపికకాని నిరుపేదలు ఎవరైనా ఉంటే వారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇండ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు. ఇండ్ల మంజూరుకోసం 80 లక్షల దరఖాస్తులు వచ్చాయని, శాస్త్రీయ పద్ధతుల్లో, అత్యంత పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని చెప్పారు. ఇప్పటివరకు 32 లక్షల దరఖాస్తుదారుల వివరాలను సేకరించగా, తొలివిడతలో 4.5 లక్షల ఇండ్లు నిర్మించనున్నట్టు తెలిపారు. వచ్చే నాలుగేండ్లలో 20 లక్షల ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది జనవరి మొదటి వారంకల్లా మొత్తం 80 లక్షలమంది దరఖాస్తుదారుల వివరాలను సేకరిస్తామని, ఇప్పటికే జిల్లాల వారీగా ప్రాజక్టు డైరెక్టర్లను నియమించామని వివరించారు. ఎంపికైనవారికి నాలుగు విడతల్లో రూ.5 లక్షలను చెల్లిస్తామని చెప్పారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన విధివిధానాలను త్వరలోనే వెల్లడిస్తామని, ఫిర్యాదుల స్వీకరణకు ఒకటి రెండు రోజుల్లో వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తామని, త్వరలో టోల్‌ఫ్రీ నంబర్‌ను కూడా అందుబాటులోకి తెస్తామని తెలిపారు. గతంలో నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా ఉన్న ఇండ్లను కూడా పూర్తిచేస్తామని చెప్పారు. ఇల్లు పొం దేందుకు రేషన్‌కార్డుతో పనిలేదని, యాప్‌లో నమోదుచేసిన వివరాలు, గ్రామసభల ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని చెప్పారు.

## మధ్యతరగతి వాళ్లకూ ఇండ్లు నిర్మిస్తాం

నగరానికి నలువైపులా సుమారు 100 ఎకరాలకు తగ్గకుండా భూములను గుర్తించి అల్పాదాయ, మధ్య తరగతి వర్గాలకు కూడా ఇండ్లు నిర్మించే యోచన ఉన్నదని మంత్రి పొంగులేటి తెలిపారు. గతంలో మాదిరిగా ఎల్‌ఐజీ, ఎంఐజీ, హెచ్‌ఐజీ గృహాలను నిర్మిస్తామని చెప్పారు. దిల్ (డెక్కన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్) ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్టుల బకాయి చెల్లించకపోతే ఆ ఆస్తులను స్వాధీనం చేసుకొని వేలం నిర్వహిస్తామని మంత్రి హెచ్చరించారు. ఇప్పటికే గ్రామాల వారీగా రెవెన్యూ అధికారుల నియామకానికి నిర్ణయం తీసుకున్నామని, త్వరలో 1,200 మంది వరకు సర్వేయర్లను కూడా నియమిస్తామని మంత్రి ప్రకటించారు.

# ప్రభుత్వం కుంభకర్ణుడిలా నిద్రపోతోంది

(మొదటి తరువాయి)

నిద్రపోతోందని మండిపడ్డారు. రాహుల్ ఇటీవల గిరినగర్‌లోని ఓ కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. అక్కడ ఉన్న గృహిణులతో ముచ్చటించారు. ఆహార వస్తువుల ధరల పెరుగుదలతో తాము పడుతున్న ఇబ్బందులను వారు ఆయనకు తెలియజేశారు. ఆ పర్యటనకు సంబంధించిన వీడియోను రాహుల్ మంగళవారం తన సామాజిక మాధ్యమ హ్యాండిల్స్‌లో షేర్ చేశారు. 'కొద్ది రోజుల క్రితం నేను ఓ స్థానిక కూరగాయల మార్కెట్‌ను సందర్శించాను. కస్టమర్లతో కలిసి దుకాణాల వద్దకు వెళ్లినప్పుడు వ్యాపారులతో మాట్లాడాను. సామాన్య ప్రజల బడ్జెట్ ఏ విధంగా క్షీణించిందో, ద్రవ్యోల్బణం ప్రతి ఒక్కరినీ ఎలా ఇబ్బంది పెట్టిందో తెలుసుకున్నాను' అని రాహుల్ ఆ పోస్టులో తెలిపారు. పెరుగుతున్న ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, చిన్న చిన్న రోజువారీ అవసరాలకు సైతం రాజీ పడాల్సి వస్తోందని వివరించారు. 'వెల్లుల్లి, బఠానీ, పుట్టగొడుగులు, ఇతర కూరగాయల ధరలను గురించి మహిళలతో చర్చించాను. ప్రజల అనుభవాలు విన్నాను. కిలో వెల్లుల్లి ధర రూ.400, బఠానీల ధర రూ.120 పలుకుతోంది. ఈ ధరలు ప్రతి ఒక్కరి బడ్జెట్‌ను కుదిపేశాయి' అని రాహుల్ తన పోస్ట్‌లో తెలిపారు. ఇలాంటప్పుడు ప్రజలు ఏం తింటారు, ఎంత ఆదా చేస్తారని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 'టీ తాగుతూ మాట్లాడుతుంటే మహిళలు తమ జీవితాలలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ప్రజల ఆదాయం ఎదుగూ బొదుగూ లేకుండా ఎలా ఉందో, నియంత్రణ లేకుండా ద్రవ్యోల్బణం ఎలా పెరుగుతోందో అర్థం చేసుకున్నాను. పొదుపు చేయడం అసంభవమని, రిక్షా కోసం పది రూపాయలు ఖర్చు చేసేందుకు కూడా ప్రజలు వెనకాడుతున్నారని, ఆ మొత్తం ఆహారం కోసం వినియోగిస్తున్నారని తెలుసుకున్నాను' అని అన్నారు. దవ్యోల్బణ ప్రభావాన్ని ఎదుర్కొంటున్న వారు తమ అనుభవాలను తనతో పంచుకోవాలని రాహుల్ కోరారు. 'ఈ సమస్యతో మీరు ఎలా ఇబ్బందులు పడుతున్నారో చెప్పండి. మార్కెట్ పరిస్థితులు మీకు తెలుసు. మీ వ్యక్తిగత అనుభవాలను మీరు కూడా మాతో పంచుకోండి' అని సూచించారు. కిలో వెల్లుల్లి ఒకప్పుడు రూ.40 ఉండేదని, ఇప్పుడు రూ.400 అయిందని రాహుల్ ఆ పోస్ట్‌లో ప్రస్తావించారు.

# సూర్యుడికి అతి సమీపంగా పార్కర్ ప్రోబ్

(మొదటి తరువాయి)

సమీపంగా పార్కర్ ప్రోబ్ వెళ్లిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే భగభగ మండే భానుడికి సమీపంగా ఉన్న కారణంగా.. ఆ స్పేస్‌క్రాఫ్ట్ నుంచి కొన్ని రోజుల పాటు సిగ్నల్స్ అందవని తెలిసింది. ఒకవేళ సూర్యడి అగ్నితాపాన్ని తట్టుకుంటే, ఆ స్పేస్‌క్రాఫ్ట్ డిసెంబర్ 27వ తేదీన మళ్లీ సిగ్నల్స్ పంపిస్తుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. కరోనా లేయర్‌కు సమీపానికి వెళ్లడం వల్ల సూర్యుడు ఎలా పనిచేస్తాడన్న అధ్యయనాన్ని మరింత లోతుగా విశ్లేషించే అవకాశాలు ఉన్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. శతాబ్దాలుగా సూర్యుడి గురించి ప్రజలు స్టడీ చేశారని, కానీ అతి సమీపం నుంచి ఆ వాతావరణాన్ని ఎవరూ అనుభవించలేదని నాసా శాస్త్రవేత్త డాక్టర్ నికోలా ఫాక్స్ తెలిపారు.

# సన్న వడ్లకు రూ.939 కోట్ల బోనస్

(మొదటి తరువాయి)

పేర్కొంది. సన్న రకాల వరి సాగును ప్రోత్సహించటంతోపాటు బోనస్ చెల్లింపుతో రైతులకు అదనంగా లబ్ధి చేకూర్చిందని తెలిపింది. రాష్ట్రంలో దాదాపు 3.36 లక్షల మంది రైతులు ఈసారి సన్న వడ్ల బోనస్ అందుకున్నారని పేర్కొంది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు 18.78 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసిందని వివరించింది. వీటికి అదనంగా ఇచ్చే బోనస్ ప్రకారం రూ.939 కోట్ల బోనస్ చెల్లించాల్సి ఉండగా.. ఇప్పటికే రూ.591 కోట్లు చెల్లించినట్టు తెలిపింది. రాష్ట్రంలో ఇప్పటివరకు 47.01 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసినట్టు పేర్కొంది. అందులో 28.23 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం, 18.78 లక్షల మెట్రిక్ టన్నులు సన్న రకమని వివరించింది. గత ఏడాది 2023 ఖరీఫ్ సీజన్‌లో 41.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా%ౌ%ఈ ఏడాది అంతకంటే 6 లక్షల మెట్రిక్ టన్నులు ఎక్కువ ధాన్యం కొనుగోలు చేసిందని తెలిపింది. మొత్తం ఇప్పటి వరకు రూ.10903 కోట్ల విలువైన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసినట్టు పేర్కొంది. అందులో రూ.10,149 కోట్ల చెల్లింపులు చేసిందనీ, మొత్తం 8.84 లక్షల మంది రైతుల నుంచి ఈసారి ధాన్యం సేకరించిందని తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఈసారి 8318 కేంద్రాల్లో కొనుగోళ్లు చేపట్టినట్టు పేర్కొంది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఈసారి సివిల్ సప్లయిస్ విభాగం పక్కాగా ఏర్పాట్లు చేసిందని తెలిపింది. ఈదురు గాలులు, అకాల వర్షాలకు కూడా రైతులు నష్టపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్టు గుర్తు చేసింది. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణలో కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, పెద్దపల్లి, సిద్దిపేట జిల్లాలు ముందు వరుసలో ఉన్నట్టు ముఖ్యమంత్రి కార్యాలయం పేర్కొంది.


# కేసీఆర్, హరీశ్ నోటీసులపై స్టే

(మొదటి తరువాయి)

జయశంకర్ భూపాలపల్లి మొదటి తరగతి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో ఎన్. రాజలింగమూర్తి గతేడాది నవంబర్ 7న వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టేసింది. ఈ మేరకు గత జనవరి 12న ఇచ్చిన ఉత్తర్వులను సమీక్ష చేయాలంటూ రాజలింగమూర్తి భూపాలపల్లిలోని సెషన్స్ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసులో కేసీఆర్, హరీశ్‌రావుతో పాటు నాటి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రజత్ కుమార్, సీఎంఓ కార్యదర్శి స్మితా సబర్వాల్, ఇంజినీర్ ఇన్ చీఫ్ హరిరామ్, చీఫ్ ఇంజినీర్ శ్రీధర్, మేఘా నిర్మాణ సంస్థ అధినేత కృష్ణారెడ్డి, ఎల్‌అండ్‌టీ సంస్థలకు గత జులై 10న నోటీసులు జారీ చేసింది. ఆ నోటీసులను కొట్టేయాలంటూ కేసీఆర్, హరీశ్‌రావు వేసిన పిటిషన్‌ను మంగళవారం జస్టిస్ కె.లక్ష్మణ్ విచారించారు. జిల్లా కోర్టు ఇచ్చిన నోటీసులు చట్టపరంగా లేవని పేర్కొన్నారు. ప్రాథమికంగా పరిశీలిస్తే మెజిస్ట్రేట్ ఇచ్చిన ఆర్డర్‌లో జిల్లా జడ్జి జోక్యానికి ఆస్కారం లేదన్నారు. రాజలింగమూర్తికి నోటీసులు ఇచ్చారు. కౌంటర్ వేయాలని ఆదేశించారు. విచారణను జనవరి 7న జరుపుతామన్నారు.

# గుజరాత్‌లో బరితెగిస్తున్న నేరగాళ్లు

(మొదటి తరువాయి)



మహిళపై మరో రెండు సార్లు దారుణానికి పాల్పడ్డాడు. అమోద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దారుణం జరిగింది. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు కామాంధుల కోసం గాలిస్తున్నారు. డీఎస్పీ పిఎల్ చౌదరి తెలిపిన వివరాల ప్రకారం 35 ఏండ్ల శైలేష్ రాథోడ్ 18 నెలల క్రితం 70 ఏళ్ల వృద్ధురాలిపై లైంగికదాడికి తెగించాడు. దీనిపై ఆ సమయంలో అరెస్టయ్యాడు. ఇటీవల బెయిల్ విడుదలయ్యాడు. అదే మహిళ వ్యవసాయ క్షేత్రంలో ఒంటరిగా ఉన్న సమయం చూసి రెండుసార్లు లైంగికదాడి చేశాడు. పైగా ఈ విషయం ఈ విషయం ఎవ్వరికైనా చంపేస్తానని కూడా బెదరించాడు. దీంతో బాధిత మహిళ మరోసారి పోలీసుల్ని ఆశ్రయించింది. కామాంధుడ్ని అరెస్టు చేయడం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. కాగా, ఇదే జిల్లాలో ఇటీవల వలసకార్మికులు కుటుంబానికి చెందిన 11 ఏండ్ల బాలికపై దారుణంగా లైంగికదాడి జరగడంతో తీవ్రంగా గాయపడి దాదాపు వారం రోజుల తరువాత కన్నుమూసింది.

## తెలుగు పంచాంగం 25/12/2024, (బుధవారం)

సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:47 ?
సూర్యాస్తమయం: సాయంత్రం 5:45 ?
తిథి:
దశమి: డిసెంబర్ 24 సాయంత్రం 7:52 నుండి
డిసెంబర్ 25 రాత్రి 10:29 వరకు
ఏకాదశి: డిసెంబర్ 25 రాత్రి 10:29 నుండి
డిసెంబర్ 27 తెల్లవారు జామున 12:44 వరకు
నక్షత్రం:
చిత్త: డిసెంబర్ 24 మధ్యాహ్నం 12:17 నుండి
డిసెంబర్ 25 మధ్యాహ్నం 3:22 వరకు
స్వాతి: డిసెంబర్ 25 మధ్యాహ్నం 3:22 నుండి
డిసెంబర్ 26 సాయంత్రం 6:09 వరకు
శుభ ముహూర్తాలు:
అమృతకాలం: ఉదయం 8:31 నుండి 10:19 వరకు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 5:11 నుండి 5:59 వరకు
అశుభ ముహూర్తాలు:
రాహు కాలం: మధ్యాహ్నం 12:16 నుండి 1:38 వరకు
యమగండం: ఉదయం 8:09 నుండి 9:31 వరకు
దుర్ముహూర్తం: మధ్యాహ్నం 11:54 నుండి 12:38 వరకు
వర్జ్యం: రాత్రి 9:37 నుండి 11:24 వరకు

# రోడ్లపై ఖాళీ సీసాల భూతం,సమాజం భద్రతకు పెనుముప్పు

-సమాజ శ్రేయస్సు కోసం ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని నరేష్ దండు విజ్ఞప్తి



**హైదరాబాద్, డిసెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రోడ్లపై పగిలిన గాజు సీసాలు ప్రజల భద్రతకు తీవ్ర సమస్యగా మారుతున్నాయి. తాగిన తరువాత ఖాళీ గాజు సీసాలను రోడ్లపై, కాలనీల దారుల్లో విసిరివేయడం వల్ల పాదచారులు, వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం గురించి ప్రముఖ సామాజిక కార్యకర్త నరేష్ దండు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. తాగిన తర్వాత కొందరు బాధ్యతారహితంగా ఖాళీ సీసాలను రోడ్ల మీద, పబ్లిక్ ప్రదేశాల్లో విసిరి వేయడం అలవాటుగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ గాజు పెంకుల వల్ల పాదచారుల కాళ్లకు గాయాలు, వాహనాల టైర్లకు నష్టం జరుగుతుండటం విశేషం. ఇలా పెరుగుతున్న ప్రమాదాలను నియంత్రించడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

**మార్గాలు సూచించిన నరేష్ దండు**

"మన ప్రభుత్వానికి మద్యం అమ్మకాల ద్వారా ఆదాయం పొందవచ్చు, కానీ ఖాళీ సీసాల వల్ల జరిగే నష్టాలను కూడా కళ్ళు మూసుకోలేము. ఖాళీ సీసాలను నియంత్రించడానికి తగిన చర్యలు తీసుకోవాలి. నా సూచన ఏంటంటే, వైన్స్, బీర్లు, ఇతర మద్యం పానీయాలపై అదనంగా రూ. 10 చార్జ్ చేయాలి. ఖాళీ సీసాలను తిరిగి తీసుకురాగానే ఆ డిపాజిట్ ప్రజలకు తిరిగి ఇవ్వాలి. ఇలా చేస్తే, సీసాలను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ప్రజలు అవగాహనతో వ్యవహరిస్తారు," అని నరేష్ పేర్కొన్నారు.

**ప్రజలకూ సందేశం**



ఈ చర్యల వల్ల రోడ్లపై గాజు పెంకుల వల్ల గాయాలు తగ్గుతాయి, ప్రజల ఆస్తులకు నష్టం తగ్గుతుంది, పబ్లిక్ ప్రదేశాల్లో పరిశుభ్రత మెరుగుపడుతుంది. ప్రజలు కూడా ఖాళీ సీసాలను జాగ్రత్తగా హాండిల్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**ప్రభుత్వానికి విజ్ఞప్తి**

'ఈ సమస్యను సీరియస్‌గా పరిగణనలోకి తీసుకుని తక్షణ చర్యలు చేపట్టాలి. మద్యం కంపెనీలను ఆదేశించి, ఖాళీ సీసాల రీ-కలెక్షన్ విధానం అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది సమాజానికి, ప్రభుత్వానికి కూడా లాభసాటిగా ఉంటుంది," అని నరేష్ దండు స్పష్టం చేశారు.

సమాజ శ్రేయస్సు కోసం కఠిన నిర్ణయాలు తీసుకుంటారని ప్రభుత్వం పట్ల నరేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విధంగా ప్రస్తుత సమస్యను ప్రజలు, ప్రభుత్వం రెండు వైపులనుంచి దృష్టి పెట్టేలా చేయవచ్చు.

## రాంనుంతల పెద్ద తండాలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**ఆమనగల్లు, డిసెంబరు 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రాంనుంతల పెద్ద తండా లో ఇమ్మానుయేల్ బైబిల్ చర్చ్ వారు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాండ నాయకులు మరియు సర్పంచ్ శ్రీనివాస్ సోనా, ఎంపీటీసీ సరిత పంతు, మరియు సంఘ సభ్యులందరు కలిసి ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య ప్రసంగికులు రెవ కేతావత్ శ్రీధర్ నాయక్ మరియు రెవ భూక్య లక్ష్మన్ నాయక్ ప్రసంగిస్తూ, ఏసుక్రీస్తు గురించి వివరించారు. అందరూ శ్రద్ధ భక్తి భావంతో యేసయ్య మాటలు విని యేసయ్యను ఘనపరిచారు.

## కన్హా శాంతి వనంలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ పర్యటన



**చేగూర్, డిసెంబరు 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రాచకొండ పరిధిలోని కన్హా శాంతి వనంలో భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా, రెండు రోజులు 25, 26 తేదీలలో ఉపరాష్ట్రపతి పర్యటన జరుగనుందని, ఈ పర్యటనలో ఏమైనా లోటుపాట్లు లేకుండా సంబంధిత అధికారులు తమకు కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లు జరగకుండా సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

## 18వ వార్డ్ భాగ్యనగర్ కాలనిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

-పది సంవ్సరాలుగా పెండింగులో ఉన్న పనులు
-విద్యుత్తు వైర్లు ఏర్పాటు
-ధన్యవాదాలు తెలిపిన కాలని వాసులు





**షాద్ నగర్,24 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

పిలిస్తే పలికే అన్నలు శ్రీ భాగ్యనగర్ కాలనీలో 18 వ వార్డు ,పది సంవత్సరాలలో చేయలేని పని, విద్యుత్ స్తంభాలకు నూతన వైర్లు, వారం రోజుల్లో చేసి చూపించిన మన షాద్నగర్ పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి మరియు మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ బాబర్ అలీ ఖాన్ గారు అభివృద్ధి పనులను చేపడుతున్నారు,కార్యక్రమంలో తంగడపల్లి శంకర్, కత్తి చంద్రశేఖర అప్ప, శివ ముదిరాజ్ , శ్రీపాల్ రెడ్డి, సురేందర్ గౌడ్, జంగయ్య, వీరముని యాదయ్య, రవి తదితరులు పాల్గొన్నారు చెంది తిరుపతి రెడ్డి బాబర్ అలీ ఖాన్ గారికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో అవసరం

-చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి
-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**షాద్ నగర్,24 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

షాద్ నగర్ పట్టణంలోని స్థానిక మరియా రాణి స్కూల్ లో పాఠశాల యాజమాన్యం తెలంగాణ చౌక్ బాల్ ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది... ఈయొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొవడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరం అని అన్నారు. యూనిఫార్మ్ ఉద్యోగంలో చేరే విద్యార్థులకు క్రీడలు ఎంతో ఉపయోగ పడుతాయని అన్నారు. విద్యార్థులు చెడు మార్గంలో నడవకుండా చదువు, క్రీడలపై పై ధ్రుష్టి పెట్టి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించడం జరిగింది ప్రిన్సిపాల్ ఫాదర్ గారు మాట్లాడుతూ విష్ణువర్ధన్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని గుర్తుచేయడం జరిగింది. ముఖ్యంగా విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, నోట్ బుక్ పుస్తకాల పంపిణి, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి గారిని ఫాదర్ శాలువా మెమోంటోతో సత్కరించడంజరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాచకొండ ఏసీ పి కర్ణాకర్ రావు




**అచ్చంపేట, డిసెంబరు 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అచ్చంపేట పట్టణ పరిధిలోని శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం లో ఈరోజు ఉదయం రాచకొండ ఏసీ పి కర్ణాకర్ రావు, భార్య శ్రీలత సతి సమేతంగా కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. నిత్య అన్నదానానికి 516 రూపాయలు విరాళం అందించారు. వారికి శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ వీర మాధవ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అర్చకులు, దేవాలయ సిబ్బంది స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. రాచకొండ ఏసీ పి కర్ణాకర్ రావు మాట్లాడుతూ, "శ్రీ భోగ మహేశ్వరంలో అభివృద్ధి పనులు బాగా జరుగుతున్నాయి. పంచలింగాల దేవాలయ చుట్టూ గార్డెన్ పార్కు భక్తుల అలంకారంగా సుందరంగా ఏర్పాటు చేయడం బాగుంది," అని అన్నారు. "ఉమామహేశ్వర క్షేత్రము చైర్మన్ వీర మాధవ రెడ్డి ఆధ్వర్యంలో ఎంతగానో అభివృద్ధి చెందింది," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ శ్రీనివాసచారి, దేవస్థానం డైరెక్టర్ పవన్ కుమార్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ క్లాస్ కంట్రీ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ విజయవంతం పై ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపిన నిర్వాహకులు

**కల్వకుర్తి, డిసెంబరు 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కల్వకుర్తి పట్టణంలో డిసెంబరు 22న 10వ తెలంగాణ క్లాస్ కంట్రీ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలను విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లా అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ సోలపోగుల స్వాములు సభ్యులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైదరాబాదులోని తన నివాసంలో సత్కరించి పూల బొక్కెను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ షేక్ అలీ, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వావిలాల మనిషా సంజీవ్ కుమార్, స్థానిక డిఎస్పి వెంకటేశ్వర్లు, సీఐ నాగార్జున, ఎస్సై



మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ జంగయ్య మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. "ఈ ఛాంపియన్షిప్ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడమే కాకుండా వారికి ప్రోత్సాహం అందిస్తుంది," అని డాక్టర్ సోలపోగుల స్వాములు పేర్కొన్నారు. "భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి ఈవెంట్లు నిర్వహించేందుకు



తాము సిద్ధంగా ఉన్నారు," అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డైరెక్టర్ పాలెపు కొండల్, చంద్రకాంత్, జాయింట్ సెక్రటరీ పరుశురాములు, వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి యాదవ్, పోల్ అంజయ్య, ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జనులందరిని కరుణ,ప్రేమ,ఆప్యాయతతో చూడడం యేసు క్రీస్తుకు ప్రీతిపాత్రము





-పశ్చాతాపం స్వీకరించిన వారే యేసు ప్రభువు వారసులు

-సింగిరెడ్డినిరంజన్ రెడ్డిమాజీ మంత్రి

**వనపర్తి,24 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్):** నిరంజన్ రెడ్డి క్రిస్మస్ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో పాస్టర్ల ప్రార్థనల నడుమ క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా వేడుకలు ప్రారంభించారు. గంధం.పరంజ్యోతి, పాస్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యములో పలువురు పాస్టర్లు నిరంజన్ రెడ్డి కి ఆశీర్వాదాలు అందజేస్తూ రాబోవుకాలములో ఉన్నతమైన పదవులు అధికారం పొంది అభివృద్ధి కొనసాగించాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా గౌరవ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.యేసు ప్రభువు ప్రజల సుఖసంతోషాలతో ఉండాలని త్యాగాలు చేశారని అన్నారు. మానవులందరికి కరుణ ప్రేమ ఆప్యాయత అనురాగం పంచాలని,ద్వేషం,అసూయ పెంచుకోకుండా మానవులందరిని సమానంగా చూడాలని ఉద్బోధించారని వారి అడుగుజాడలలో నడుస్తూ మనలో ఉన్న రుగ్మతలను వదిలిపెట్టి ప్రతి క్రిస్మస్ పండుగకు ఒక కొత్త మంచి అలవాటును నేర్చుకోవాలని హితవు పలికారు. దేవుని ఎరూపములో కొలిచిన మనలోని చెడును విసర్జించి మంచిని అస్వాదించినపుడే భగవంతుడు అశీర్వాదిస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు జనార్ధన్,కృపాకర్,యేసన్న,నిర్మల లవింగ్ స్టన్ ,డాక్టర్.రాఘవులు , జోషప్, యాకూబ్, గంధం.విజయ్ కుమార్,కేశవ్,జాన్ మార్కు,స్వామి దాస్,సిటిజన్ సి.ఈ.ఓ రవికుమార్నాయకులు వాకిటి.శ్రీధర్,పి.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్, బండారు. కృష్ణ, నాగన్న యాదవ్, ఉంగ్లమ్మ్. తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి,ఇమ్రాన్,గులాం ఖాదర్ ఖాన్, రమేష్ నాయక్, స్టార్. రహీమ్, మురళీ సాగర్, సునీల్ వాల్మీకి, A.K .పాషా, జాణంపేట .శ్రీనివాసులు ,డాక్టర్. ద్యానియల్ఆరీఫ్, చిట్యాల.రాము, నందిమల్లా .రవి ,ఎం.బాలరాజు ,డి.మన్యం,అఖిలేందర్ వజ్రాల.సాయిబాబా, శిరి వాటి. శంకర్, గొర్ల.రాంచందర్,చిలుక.సత్యం,నయ్యూమ్,హాఫీజ్,సి. వినోద్,ప్రశాంత్ వజ్రాల.రమేష్,కుమ్మరి.రామస్వామి, మునేశ్వర్,ఖాధర్యా,తోట.శ్రీను,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డిని పరామర్శించడానికి బయలుదేరిన బీఆర్ఎస్ నేతలు



**జడ్చర్ల,24 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** నాగర్‌కర్నూలు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని పరామర్శించడానికి నేరళ్ళపల్లికి బయలుదేరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ మంత్రులు, మహమూద్ ఆలీ, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్సి నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, జైపాల్ యాదవ్, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, గువ్వల బాల్ రాజ్ , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్, బాల్క సుమన్, ఎర్రోళ్ల శ్రీనివాస్ మరియు బీఆర్ఎస్ పార్టీ నేతలు. మర్రి జనార్దన్ రెడ్డి తండ్రి ఇటీవల మరణించిన నేపథ్యంలో నాగర్‌కర్నూలు జిల్లా తిమ్మాజిపేట మండలం నేరళ్ళపల్లి గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. నాగర్‌కర్నూలు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి మార్గమధ్యంలో జడ్చర్ల పట్టణంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో బ్లూ ఫాక్స్ హోటల్ లో చాయ్ తాగుతూ ముచ్చటించారు.

# ఆత్మ ధ్యానంతో ఆనందమయ జీవితం, పరిమళ పత్రీజీ





**కడ్తాల్, డిసెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఆత్మ ధ్యానంతో ఆనందమయ జీవితం ప్రతి ఒక్కరూ శాఖాహార ప్రియులై ప్రతి రోజూ ధ్యానం చేయాలని ప్రపంచ ధ్యాన గురువు కీర్తిశేషులు బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ కుమార్తె పరిమళ పత్రీజీ అన్నారు. కడ్తాల్ మండలం అన్మాస్ పల్లి గ్రామ సమీపంలో కైలాస పూరి మహేశ్వరం మహా పిరమిడ్ ప్రాంగణంలో ధ్యాన మహా యాగం మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకల్లో మంగళవారం ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు నిర్వహించిన పాతకాల సంగీత ధ్యానంలో పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ సందర్భంగా పరిమళ పత్రీజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కుటుంబం, సమాజంలో స్నేహపూర్వకంగా ఉండాలని, నిత్యం ధ్యానంతో ఏకాగ్రత పెంపొందించడంతోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. శ్వాస మీద ధ్యాసే ధ్యానమని





ధ్యానంతో ప్రశాంతత సిద్ధిస్తుందని అన్నారు. అనంతరం మైత్రయ్య కళాక్షేత్రం కళాకారులు చేసిన నిత్య ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలు, కరాటే విన్యాసాలు ధ్యానులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, హనుమంత రాజు, నిర్మలా దేవి, సాంబశివరావు, శ్రీరామ్ గోపాల్, రాంబాబు, బాలకృష్ణ, లక్ష్మీ ,మాధవి, దామోదర్, సాగర్, మహేందర్ రెడ్డి , పిరమిడ్ మాస్టర్స్, పాల్గొన్నారు.

# అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు భారీ నిరసన ర్యాలీ



**రంగారెడ్డి, డిసెంబరు 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మీద చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, మరియు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర కలాన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కి కేంద్ర మంత్రి అమిత్ షా మీద తగు చర్యలు తీసుకోవాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది.

## తలకొండపల్లి మండలంలో క్రిస్మస్ విందు కార్యక్రమం



**తలకొండపల్లి, డిసెంబరు 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తలకొండపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన క్రిస్మస్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై, క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాటగీత నర్సింహ్మా గార్లు, తెలంగాణ ప్రభుత్వం కల్వకుర్తి నియోజకవర్గం (ఆమనగల్, మాడుగులు, కడ్తాల్, తలకొండపల్లి) న్యూ జెరుసలేం గాస్పల్ చర్చ్ పాస్టర్స్ ఆహ్వానమేరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చర్చిలో కేక్ కట్ చేసి, సమాధాన ఆత్మీయ సహవాస పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సత్యరాజ్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. చిన్నపిల్లలతో కలిసి “మేరీ మేరీ క్రిస్మస్, హ్యాపీ హ్యాపీ క్రిస్మస్” అంటూ చప్పట్లతో, మ్యూజిక్ డ్రమ్ సౌండ్స్ తో పాటలు పాడుతూ ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, “పరలోకంలో ఉన్న ప్రభువును ప్రార్థిస్తున్న యేసు బిడ్డలందరికి ఈ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సమాజంలో అందరికీ మతస్వేచ్ఛ ఉంటుంది,” అని గుర్తుచేశారు.

# యేసుక్రీస్తు జీవితం ప్రేమను పంచుతుంది

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




**సంగెం (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మండలంలోని కాట్రపల్లి గ్రామంలో సంగెం మండల పాస్టర్ ఫెలోషిప్, సినాయి పవర్ మినిస్ట్రీస్ చర్చిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టమస్ విందు వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల నియోజకవర్గ శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ మానవాళిని రక్షించడానికి మానవుని రూపంలో ఈ లోకానికి వచ్చినారు. ప్రేమ, శాంతి, సంతోషం, సమాధానం, అందరికీ అందించడం, తాను కులం, మతం తేడా లేకుండా అందరూ క్రిస్మస్ సంతోషంగా జరుపుకోవాలని అన్నారు, కేక్ కట్ చేసి ముందస్తుగా క్రిస్ మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి టి రమేష్, తాహసిల్దార్ రాజకుమార్, ఎంపీడీవో రవీందర్, సూపర్డెంట్ బి విజయ్ పాల్ రెడ్డి, ఎస్సై నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సొల్లేటి మాధవరెడ్డి, మాజీ జెడ్పిటిసి వీరమ్మ, జనగాం రమేష్, కందగట్ల నరహరి, మెట్టుపల్లి రమేష్, సంధ్యారాణి, రాధిక, ఉమారాణి, సారంగపాణి, పాస్టర్ ఫెలోషిప్ ఫిలిప్ జాన్, ప్రశాంత్, సురేశ్, చంద్రశేఖర్, మండల పాస్టర్లు, మండల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**కద్తాల్, డిసెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ పట్టణ సమీపంలో ఉన్న ఫార్చ్యూన్ బటర్ప్లై స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు దేవదూతలు, శాంతాక్లాజ్ వేషధారణతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు శ్రీ శేషగిరిరావు, సహా వ్యవస్థాపకులు రమేష్, మాట్లాడుతూ భగవంతుడి బిడ్డలమైన మనం ఎల్లప్పుడూ మంచి పనులు చేస్తూ జీవించాలని సూచించారు. అందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ వేడుకలను ప్రపంచ ప్రజలంద సంతోషంగా జరుపుకొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్ నాంపల్లి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**కద్తాల్, డిసెంబర్ 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తల్ మండలం చరికొండ గ్రామంలో రేషన్ డీలర్ బుగ్గమ్మ భర్త మల్లయ్య ఇటీవల అనారోగ్య కారణంతో స్వర్గస్తులైనారు. కడ్తాల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు మలే సుజాత - మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం, కార్యవర్గ సభ్యులు సుధాకర్ రెడ్డి, శేఖర్, వెంకటయ్య గౌడ్, కృష్ణ, దశరథ్,
తదితర డీలర్లు అందరూ కలిసి, మల్లయ్య సతీమణి బుగ్గమ్మకు రూ" 10000/ వేల రూపాయల ఆర్థిక సహాయం చేసినారు. వారి కుటుంబానికి పూర్తి సహాయ సహకారాలు చేస్తామని కడ్తల్ మండల రేషన్ డీలర్ల కమిటీ వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని వారు అన్నారు.

# పుష్ప 2 సినిమా చూసొచ్చి బస్సు ఎత్తుకెళ్లిన దుండగుడు...!

**కాకినాడ, డిసెంబరు 24(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తమిళనాడుకు చెందిన సాదిక్ ఆదివారం కాకినాడ జిల్లా నర్సీపట్నంకు వచ్చి పుష్ప 2 సినిమా చూసి బస్టాండులోని బస్సులో పడుకున్నాడు. బస్సుకు తాళం ఉండటాన్ని చూసి, స్టార్ట్ చేసి సీతారామరాజు జిల్లా చింతలూరు వద్ద ఆపి అక్కడ పడుకున్నాడు. చింతలూరు వద్ద బస్సు ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు, బస్సును స్వాధీనం చేసుకొని, అందులో పడుకున్న దొంగను అరెస్ట్ చేశారు.

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ధర్నా



**షాద్ నగర్, డిసెంబరు 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బాబాసాహెబ్ అంబేద్కర్ ను హేళన చేస్తూ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఎస్పీ అధినేత్రి బెహన్జి కుమారి మాయావతి గారు దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో, తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలో పెద్ద ఎత్తున భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నీరటి రాజు పాల్గొన్నారు.

# ఇసుక స్థావరాల పై టాస్క్ ఫోర్ దాడులు

**జడ్చర్ల, డిసెంబరు 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జడ్చర్ల పట్టణ పరిధిలోని రాజాపూర్ మండలంలో దుందుభి నది ప్రవహిస్తుండగా, ఇదే అదునుగా భావించిన ఇసుక అక్రమ రవాణా తయారీ దారుల కుట్రను టాస్క్ ఫోర్స్ అధికారులు భగ్నం చేశారు. రాజాపూర్ మండలం చెన్నవెల్లి గ్రామ శివారులో దుందుభి వాగులో సోమవారం అర్ధరాత్రి టాస్క్ ఫోర్స్ అధికారులు, స్థానిక రెవెన్యూ, పోలీసులు, మైనింగ్ శాఖ పర్యవేక్షణలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమ ఇసుక తయారీకి సంబంధించిన యంత్రాలను ధ్వంసం చేశారు.

# ఉచిత వైద్య శిబిరాలకు మంచి స్పందన





**-మైసిగండిలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం**
**-ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత వైద్య శిబిరాలు**

**కద్తాల్,24 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కద్తాల్ మండలంలోని మైసిగండి గ్రామపంచాయతీలో మంగళవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, జరుపుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు, కద్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరత్ నాయక్, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఆనంద్, మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ లతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు ఉప్పల అఖిల్ పరీక్షలు చేసి అనంతరం అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపరచుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మందికి పైగా రోగులను పరీక్షించి మందులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ లు ఉప్పల వెంకటేష్ గుప్తా, గంప వెంకటేష్ గుప్తా, జరుపుల దశరథ్ నాయక్, సింగల్ విండో డైరెక్టర్ సేవియా నాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్, మాజీ ఎంపీటీసీ రమేష్, నాయకులు భీమ్లా నాయక్, బిమ్లాల్, భాస్కర్, బిక్య, మహేష్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయంబర్స్మెంట్ జాప్యానికి కళ్ళకు నల్ల గంతలతో ఏఐఎస్ఎఫ్ నిరసన

**వనపర్తి,24 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
రాష్ట్రంలోరూ. 7800 కోట్లకు పైగా ఉన్న విద్యార్థ పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలనువెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌక్ లో కళ్ళకు నల్లని గంతలు కట్టుకొని విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్, మాజీ విద్యార్థినేత గోపాలకృష్ణ లు మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ చేయక విద్యార్థులు పడుతున్న ఇబ్బందును పాలకులు చూడటం లేదని, కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన చేపట్టామన్నారు.రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ పైనే ఆధారపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం బకాయిలను చెల్లించలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుందన్నారు. విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వం నిధులు విడుదలక చేయకపోవడంతో ఫీజులు కట్టమని, కళాశాలల నుంచి పంపేస్తున్నారని, పాసైన విద్యార్థులకు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లు ఇవ్వటం లేదని దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి ఒత్తిడిలో చదువులు సాగించలేకపోతున్నారని విమర్శించారు. పాలకులు ప్రభుత్వ విద్యకు తగినన్ని నిధులను కేటాయించటం లేదన్నారు. విద్యారంగానికి కేంద్ర బడ్జెట్లో 10%, రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. మాజీ విద్యార్థినేత గోపాలకృష్ణ, చంద్రశేఖర్, మోహన్, అరవింద్, గణేష్, శివ, బన్నీ, చరణ్, కళ్యాణ్లిఫీజు రీయంబర్స్మెంట్ జాప్యానికి కళ్ళకు నల్ల




గంతలతో ఏఐఎస్ఎఫ్ నిరసనలి రాష్ట్రంలోరూ. 7800 కోట్లకు పైగా ఉన్న విద్యార్థ పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలనువెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌక్ లో కళ్ళకు నల్లని గంతలు కట్టుకొని విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్, మాజీ విద్యార్థినేత గోపాలకృష్ణ మాట్లాడారు. ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ చేయక విద్యార్థులు పడుతున్న ఇబ్బందును పాలకులు చూడటం లేదని, కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన చేపట్టామన్నారు.రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ పైనే ఆధారపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం బకాయిలను చెల్లించలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతుందన్నారు. విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వం నిధులు విడుదలక చేయకపోవడంతో ఫీజులు కట్టమని, కళాశాలల నుంచి పంపేస్తున్నారని, పాసైన విద్యార్థులకు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లు ఇవ్వటం లేదని దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి ఒత్తిడిలో చదువులు సాగించలేకపోతున్నారని విమర్శించారు. పాలకులు ప్రభుత్వ విద్యకు తగినన్ని నిధులను కేటాయించటం లేదన్నారు. విద్యారంగానికి కేంద్ర బడ్జెట్లో 10%, రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. మాజీ విద్యార్థినేత గోపాలకృష్ణ, చంద్రశేఖర్, మోహన్, అరవింద్, గణేష్, శివ, బన్నీ, చరణ్, కళ్యాణ్ మురళి, భాను, బాలు, ఓంకార్, యుగంధర్, చిన్న చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రవీందర్ గౌడ్ మీ కృషి అమోఘం

**-తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు నారమోని ప్రవీణ్ కుమార్**

**షాద్ నగర్,డిసెంబర్ 24(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఇంతింతై నటుడింతై అన్నట్టు రియల్ ఎస్టేట్ రంగంలో అంచాలంచెలుగా ఎదుగుతూ ఒక సుస్థిర స్థానం సంపాదించి షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎదిగిన వైనం రవీందర్ గౌడ్ (రాజు గౌడ్ ) సొంతం. రియల్ ఎస్టేట్ రంగంలో తనవంతు సహాయసహకారాలు అందిస్తూ విశేషంగా కృషి చేస్తున్న రవీందర్ గౌడ్ గురించి ఎంత చెప్పిన తక్కువే. అందరిని కలుపుకుపోయే మనస్తత్వం కొత్తగా రియల్ ఎస్టేట్ రంగంలో అడుగుపెట్టే యువతకు దిశ నిర్దేశం చేస్తూ వారిని ఉత్తేజ పరుస్తూ ముందుకు సాగె ఆస్తిత్వం ఆయన సొంతం.షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్న ఆయన కృషి అభినందనీయం.రాష్టంలో రియల్ ఎస్టేట్ రంగంలో



నెలకొన్న సమస్యలు, కష్టాలు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ద్రుష్టి కి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే దిశగా ముందుకు సాగుతున్న వైనం అభినందనీయం.ఈ సందర్బంగా ఆయన రియల్ ఎస్టేట్ రంగంలో చేసిన విశేష కృషి ని గుర్తించి ఈ రోజు హైదరాబాద్ లో తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యర్యంలో తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు నారమోని ప్రవీణ్ కుమార్ చేతులమీదుగా అతనికి ఉత్తమ సేవా పురస్కారం - 2024 ప్రదానం చేశారు.ఈ సందర్బంగా అతను రియల్ ఎస్టేట్ అసోసియేషన్ కొరకు చేసిన కృషి, సేవలను కొనియాడారు.ఈ సందర్బంగా తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నూతన క్యాలెండరు ఆవిష్కరణ ప్రొఫెసర్ కోదండరాం చేతులమీదుగా చేశారు.ఈ కార్యక్రమం లో ప్రొఫెసర్ కోదండరాం గారు తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు ఆవోపా ఆధ్వర్యంలో ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదిక





**హైదరాబాద్, డిసెంబరు 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఆవోపా హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కులానికి చెందిన పెళ్లీడున్న యువతకు పరిచయ వేదికను కల్పించే ఉద్దేశంతో ఏడవ పరిచయ వేదిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సేవా కార్యక్రమం నేడు హైటెక్ సిటీ, హెచ్ఐసిసి కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమై రాత్రి 7:00 గంటలకు ముగుస్తుంది. ఆర్యవైశ్య యువతకు సంబంధాలు పరిశీలించి ఎంపిక చేసుకునే అద్భుతమైన అవకాశాన్ని ఈ వేదిక అందిస్తోంది.

**కార్యక్రమ విశేషాలు:**

ఈ వేదికలో 50 మంది అమ్మాయిలు, 50 మంది అబ్బాయిలు ఒకరినొకరు పరిచయం చేసుకుంటారు. నచ్చిన సంబంధంపై మధ్యస్థ కమిటీ ద్వారా వివాహ ఒప్పందానికి అవకాశం ఉంటుంది. ఇక్కడ తక్షణ నిర్ణయాలకే కాకుండా, సంబంధాలను విశ్లేషించేందుకు మరియు భావి రోజుల్లో సంప్రదింపులు కొనసాగించేందుకు సౌలభ్యం ఉంటుంది.

**సమాజ సేవలో ఆవోపా విశిష్టత:**

గత 8 సంవత్సరాలుగా ఆవోపా హైదరాబాద్ లాభాపేక్ష లేకుండా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తోంది. పెళ్లీడులో ఉన్న యువతకు సంబంధం వెతకడం ఎంత కష్టమైన పని అవుతుందో అందరికీ తెలిసిందే. అలాంటి సందర్భాల్లో ఆవోపా తన భుజస్కంధాలపై ఈ బాధ్యతను వేసుకుని, ఆర్యవైశ్య కుటుంబాలకు నమ్మకమైన వేదికను అందిస్తోంది.

**ముఖ్య అతిథుల హాజరు:**

ఈ ఏడవ పరిచయ వేదికకు ముఖ్య అతిథులుగా వైశ్యుల ఏకైక ఎమ్మెల్యే శ్రీ ధన్పాల్ సూర్యనారాయణ మరియు శ్రీ గెల్లి రమేష్ విచ్చేస్తున్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ వైశ్యులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయనున్నారని ఆశిస్తున్నారు.

**ఆవోపా అభ్యర్థన:**

ఈ కార్యక్రమాన్ని ఆవోపా అధ్యక్షులు శ్రీ రేణుకుంట్ల నమశ్శివాయ, ప్రధాన కార్యదర్శి శ్రీ మడుపల్లి రవి గుప్తా మరియు కోశాధ్యక్షులు శ్రీ మాకం బద్రీనాథ్ నేతృత్వంలో నిర్వహిస్తున్నారు. ప్రతి ఆర్యవైశ్య కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని యువతకు నూతన జీవితానికి దోహదపడే విధంగా తమ సహకారాన్ని అందించాలని వారు సాదరంగా అభ్యర్థిస్తున్నారు.

# పుష్ప 2 సినిమా తొక్కిసలాట ఘటన పై స్పందించిన కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి

**కల్వకుర్తి, డిసెంబరు 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

డిసెంబరు 4వ తేదీన విడుదలైన పుష్ప 2 సినిమా బెనిఫిట్ షోకు హీరో అల్లు అర్జున్ సంధ్య థియేటర్ కు రోడ్ షో ద్వారా వచ్చి సినిమా చూసిన సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో శ్రీమతి రేవతి చనిపోవడం దురదృష్టకరమని, వారి కుమారుడు శ్రీ తేజ ప్రాణాపాస్థితిలో ఉండడం బాధాకరమని కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు కాయితీ విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. 'జరిగిన సంఘటనకు హీరో అల్లు అర్జున్ బాధ్యత వహించాలని, తెలుగువారి పరువును ఎక్కడికో తీసుకెళ్లిపోయినా," అని ఆయన అన్నారు. "అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప 2 లో ఎర్రచందనం దొంగ కావాలంటే యువతను సమాజాన్ని చెడు మార్గం వైపు తీసుకుపోయినట్లు చెప్పాలనుకుంటున్నారా?" అని ఎద్దేవా చేశారు. "జరిగిన సంఘటనకు బాధపడి ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సింది పోయి, అల్లు అర్జున్ ఎవరో రాసిన



స్క్రిప్ట్ చదువుతూ, ఈ సంఘటనకు బాధ్యుడైన అల్లు అర్జున్ ను పోలీసులు అరెస్టు చేస్తే, గతంలో హీరో నాగార్జున సెంటర్ ను హైడ్రా కూల్చివేస్తే ఈ సంఘటనలు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజిని కాంగ్రెస్ పార్టీ దెబ్బతీస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పడం వారి అవివేకానికి నిదర్శనమని," ఆయన అన్నారు. '10 సంవత్సరాలు బెనిఫిట్ షోలు, సినిమా టికెట్ రేట్లు విపరీతంగా పెంచుకోవడానికి అనుమతి ఇచ్చిందని," ఆయన తెలిపారు. "బిజెపి పార్టీ నాయకులు కూడా అల్లు అర్జున్ కు వత్తాసు పలకడం దురదృష్టకమని," ఆయన అన్నారు. "గతంలో చాలా సినిమాలు యువతకు, సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చాయి. సినిమాలు యువతకు, సమాజానికి మంచి చేసే విధంగా ఉండాలి తప్ప చెడు మార్గాన్ని ప్రోత్సహించే విధంగా ఉండకూడదు," అని కాయితీ విజయకుమార్ రెడ్డి అన్నారు. "అల్లు అర్జున్ బాధ్యతగా ఆ కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పోలీసులకు క్షమాపణ చెప్పాలి," అని ఆయన వివరించారు.

# వందే భారత్ స్లీపర్ ట్రయల్ రన్ సక్సెస్



**న్యూఢిల్లీ, డిసెంబరు 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలు ఎక్కింది. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ప్యాసింజర్ రైలును విజయవంతంగా పరీక్షించారు. మధ్యప్రదేశ్లోని కజరహెూ-ఉత్తరప్రదేశ్లోని మహెూబా రైల్వేస్టేషన్ల మధ్య రెండు రోజుల పాటు ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కజురహెూకు వెళ్తున్న సమయంలో రైలు గంటకు 115 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లింది, తిరుగు ప్రయాణంలో 130 కి.మీ. వేగంతో నడిచింది. అధికారులు సాంకేతిక అంశాలను పూర్తిగా పరిశీలించారు.

# క్రిస్టమస్ కానుకగా క్రైస్తవ సోదర, సోదరీమణులకు బ్లాంకెట్ ల పంపిణీ



**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు మంగళవారం క్రిస్టమస్ కానుకగా సుమారు 250 చర్చుల పరిధిలోని క్రైస్తవ సోదర, సోదరీమణులకు దిలీప్ రాజ్ బహుకరించిన బ్లాంకెట్ లను బాధ్యులుగా నియమించిన యువజన కాంగ్రెస్ నాయకుల ద్వారా పంపిణీ చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్ర హరీష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడ్డం వరుణ్,కట్కూరి రేవంత్,వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు ఆవుల పవన్ కళ్యాణ్, ఉపాధ్యక్షులు బొక్కల ప్రమోద్, బస్కే ప్రణయ్, హసన్ పర్తి మండల అధ్యక్షులు వీర సుధాకర్, అయినవోలు మండల అధ్యక్షులు కత్తి సుధీర్, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, ఉపాధ్యక్షులు బర్ల సతీష్, పర్వతగిరి మండల అధ్యక్షులు గొడుగు వినయ్,హన్మకొండ మండల అధ్యక్షులు డోలి సాగర్, యువజన నాయకులు అచ్యుత్,జక్కుల రాజు,హరీష్ తేజా,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో హెూంగార్డు మృతి

**నాగర్ కర్నూల్, డిసెంబరు 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

నాగర్ కర్నూల్ జిల్లా పట్టణంలో రోడ్డు ప్రమాదంలో హెూంగార్డు రామస్వామి (35) మృతి చెందారు. వివరాల్లోకి వెళితే, హెూంగార్డ్ రామస్వామి ఇవాళ సాయంత్రం బైక్ పై వస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు హిమాల హెూటల్ సమీపంలో విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. రామస్వామిని జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్య సాయం అందిస్తుండగా, చికిత్స పొందుతూ మృతి చెందారు. ఇంకా పూర్తి వివరాలు తెలియ రావలసి ఉంది.

# ఒంటరి మహిళలే టార్గెట్

**-అంతరాష్ట్ర చైన్ స్నాచింగ్ దొంగ అరెస్ట్**



**వికారాబాద్, డిసెంబరు 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా హెూంనాబాద్ తేజస్ లాడ్జ్ లో ఎండి జావిద్ మరియు ఒక మైనర్ బాలుడిని సిసిఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. జావిద్ పైన ఆయా రాష్ట్రాలలో పోలీస్ కేసులు ఉన్నాయి. వికారాబాద్ సిసిఎస్ పోలీసులు అంతరాష్ట్ర చైన్ స్నాచింగ్ దొంగను అరెస్ట్ చేశారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి వివరాలు వెల్లడించారు. ఏడు లక్షల 80 వేల విలువగల బంగారం మరియు ఒక కత్తి స్వాధీనం చేసుకున్నారు.

# శ్రీ తేజ్ ని పరామర్శించిన ఫిలిం డెవలప్మెంట్ చైర్మన్ దిల్ రాజు



**హైదరాబాద్, డిసెంబరు 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి అండగా ఉంటామని, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ దిల్ రాజు అన్నారు. మంగళవారం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ను ఆయన పరామర్శించారు. బాధితుడి తండ్రి భాస్కర్ ను ఓదార్చారు. "సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరగడం బాధాకరం," అని దిల్ రాజు అన్నారు. "రేపు లేదా ఎల్లుండి సీఎం రేవంత్ ను కలిసి సంధ్య థియేటర్ ఘటనపై చర్చించనున్నాను. అల్లు అర్జున్ ను కూడా కలుస్తాను," అని ఆయన వివరించారు. "అమెరికా నుంచి రాత్రే హైదరాబాద్ కు వచ్చాను, ఇవాళ ఉదయం సీఎం ను కలిశాను," అని తెలిపారు. 'సంధ్య థియేటర్ ఘటనకు సంబంధించి, సినీ పరిశ్రమ గురించి సీఎంతో చర్చించాం. తొక్కిసలాటలో మరణించిన రేవతి కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం, సినీ పరిశ్రమ సిద్ధంగా ఉంది," అని దిల్ రాజు వివరించారు. "ఈ బాధ్యతను తాను తీసుకుంటున్నాను. భాస్కర్ కు ఇంట్రెస్ట్ ఉంటే ఆయనను సినీ పరిశ్రమలో పర్మినెంట్ ఉపాధి కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం," అని దిల్ రాజు తెలిపారు.

# డబుల్ బెడ్ రూం ఇళ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, డిసెంబరు 24 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పెట్ బషీరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానందన్ హౌసింగ్ బోర్డ్, విద్యుత్ శాఖ, జిహెచ్ఎంసి తో పాటు పలు విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, "డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులకు త్రాగునీటి వసతి, విద్యుత్ సదుపాయం, రోడ్లతోపాటు ఇతర మౌలిక వసతుల పనులను వెంటనే పూర్తి చేయాలి," అని అధికారులను ఆదేశించారు. "ఇప్పటికే బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశాం, రానున్న రోజుల్లో రవాణా సౌకర్యం ఇంకా మెరుగుపరుస్తాం," అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ ఎల్లకంటి శ్రీను, నల్తూరి కృష్ణ, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్ యాదవ్, హౌసింగ్ బోర్డ్ ఇంజనీరింగ్ ఈఈ పీవీ. రవీందర్, డిఈలు మారుతి, నరసయ్య, విద్యుత్ శాఖ డిఈఈ సత్తెమ్మ, ఏఈ సిహెచ్. రమేష్, జిహెచ్ఎంసి ఈఈ లక్ష్మీ గణేష్, డిఈ పాపమ్మ, దుందిగల్ ఏఈ సురేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.